# తెలంగాణ నడుస్తున్న చరిత్ర




వెలపాటి రామరెడ్డి

# TELANGANA NADUSTHUNNA CHARITHRA
*(Te ugu)*

**Velapati Rama Reddy**

January, 2012

© : Author

Copies : 500

Price : **Rs. 75/-**

*r C es*

- **Velapati Rama Reddy**
  Retired Lecturer
  2-7-1166, Kanakadurga Colony,
  Hanumakonda - 506 370.
  Ph: 0870-2457546 Cell: 9885921444

- **All Leading Book Stalls**

*r nted at*

Sahithi Printers
Bus Stand Road, Hanumakonda.
: 0870 - 2567788

# : అంకితం :



# తెలంగాణ తల్లికి

*గంగమ్మ నిన్ను జల*
*కమ్ము లాడింపగా –*
*కృష్ణమ్మ పాద ప్ర*
*క్షాళన చేయగా –*
*మంజీర నీ కంఠ*
*మాలయై వెలయగా –*
*ముచికుంద ఒడ్డాణ*
*ముగ మెరయ ధగధగా –*
*మాకు స్తన్యమ్మిచ్చి*
*మము బ్రోవు మాయమ్మ !*
*నేను ధన్యత పొంద*
*నిత్తు నీ పొత్తమ్ము !!*
*కరుణించి గై కొమ్మ !*
*కరుణించు స్థైర్యమ్ము !!*
*నీ బంధనాల్ తెంపు*
*నిష్ఠ నిమ్మాయమ్మ !!*

**చుక్కా రామయ్య**
M.L.C.
ప్రముఖ విద్యావేత్త

విద్యానగర్,
హైదరాబాదు.

# తెలంగాణకు డిక్షనరి

తెలంగాణ అన్న పదమే ప్రపంచ ఉద్యమాలకు స్ఫూర్తి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమమన్నది భౌగోళికంగా రెండు ప్రాంతాల మధ్య గీసే గీతలు కావు. దీనిలో ఎన్నో సామాజిక ఆర్థిక రాజకీయ సమస్యలు ఇమిడిఉన్నవి. ఇది ఒకనాటితో ఏర్పడిన సమస్యకాదు. ఇది క్షణికోద్రేకం అంతకన్నా కాదు. అంతే కాకుండ తన ఆవేదనను తీర్చుకోవటానికై ఏదో ఒక పద్ధతిని అవలంబించి గట్టెక్కుతామనే ఉద్యమం కూడా కాదు. కాబట్టే ప్రపంచంలోని పీడితుల ఉద్యమాలకు స్ఫూర్తి నిచ్చిన తోవ ఈ తెలంగాణ. దీనిలో ప్రతి వారికి తన ముఖం కనిపిస్తుంది. తమ జీవితాలు కనిపిస్తాయి. బాధలు కనిపిస్తాయి. తమ ఆవేదన కనిపిస్తుంది. తన నెత్తురో తమ బంధువు నెత్తురో కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి అయి తను పుట్టిన గడ్డ ఋణం తీర్చుకోవాలనే సంకల్పం ఉండటం సహజం.

ఈ పుస్తక రచయిత వెలపాటి రామరెడ్డి గత 50 ఏళ్ళుగా తెలుసును. స్టేట్ టీచర్స్ యూనియన్ చైతన్యవంతమైన కార్యకర్త. తెలంగాణ ఆటుపోట్లు చూసిన వ్యక్తి. ఆయన కలం నుండి జాలు వారిన ప్రతి అక్షరం వెనుక ఎంతో అనుభవం ఎంతో త్యాగం ఉంది. ఈ పుస్తకం గత ఉద్యమాలను ఎంత స్పృశిస్తుందో వర్తమాన కార్యకర్తలకు కూడా అంతే ఎరువుగా ఉపయోగపడుతుంది.

ఆలోచనలు శూన్యం నుంచి రావు. గతం నుంచి, ఆచరణ నుంచి పుట్టుక వస్తాయి. ఈ రచన తెలంగాణ ఉద్యమకారులకు, ఉద్యమానికి ఒక డిక్షనరీగా ఉపయోగపడుతుంది. భవిష్యత్ తరానికి జీవన విధానం నేర్పే ప్రక్రియ.

వెలపాటి రామరెడ్డి తరగతి గది ఉపాధ్యాయుడు. కాబట్టి ప్రతిరోజు తన జీవితంతో విద్యార్థులకు సందేశమిచ్చే అలవాటు ఉన్న వాడు. రాబోయే తరానికి ఈ పుస్తకం ఎంతో శక్తి నిచ్చి ఇంధనంగా ఉపయోగపడుతుంది.

తెలంగాణను డైనమిక్ ప్రొటెన్షియల్‌గా శక్తివంతంగా మార్చుతుందని ఆశిస్తున్నాను.

ఇది తెలంగాణ నడుస్తున్న చరిత్ర.
రేపటి తెలంగాణ సాధానికి ఒక ప్రణాళిక.

**(చుక్క రామయ్య)**

**Prof. Banna Ailaiah**
*M.A., Ph.D*

DEPARTMENT OF TELUGU
KAKATIYA UNIVERSITY
Vidyaranyapuri, Warangal - 506 009.
(Off) 0870-2461429, Cell: 9949106968

# తెలంగాణయే ఎజెండా

తెలంగాణా నిత్యం చర్చనీయాంశమే. రాజకీయార్థిక సామాజిక సాంస్కృతిక రంగాలను అమితంగా ప్రభావితం చేసే నేపథ్యముంది దీనికి. ఏ రంగంలోనైనా విశేషాంశాలు కలిగిన గని లాంటిదని సజీవ సాక్ష్యాలెన్నో చూపగలం. కాకతీయ సామ్రాజ్యాన్ని ఎదిరించిన అడవి బిడ్డలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజులు; దక్షిణభారతంలోనే కాదు యావత్‌భారతంలోనే తొలిరాణిగా పేరుగాంచి పురుషాధిక్య సమాజం వెన్నులో చలిపుట్టించిన రాణిరుద్రమదేవి; బతికితే చక్రవర్తిగానే బతుకుతాను, బందీగా, బానిసగా బతకలేనని ప్రాణాన్ని తృణప్రాయంగా భావించిన ప్రతాపరుద్ర చక్రవర్తి; తెలుగు సాహిత్యంలో అనువాద యుగాన్ని, ప్రధాన స్రవంతిని ధిక్కరించి, సామాన్యుడిని పట్టించుకోని సంస్కృతభాషను, మనుషుల్ని వర్గాలుగా విభజించి, అమానవీయమైన అస్పృశ్యతని అమలులోకి తెచ్చి మనుషుల్ని పశువులకన్నా హీనంగా చూసే సంఘానికి ఎదురునిలిచి విప్లవకవిగా పేరొందిన పాల్కురికి సోమన; భక్తి సాహిత్యానికి చిరునామా, లలితమైన కవిత్వానికి పాదులు తీసి, నరాధములైన రాజులకు తన భాగవతాన్ని అంకితమివ్వనన్న బమ్మెర పోతన; మొగలుపాదుషా ఔరంగజేబును గడగడలాడించి గోల్కొండ సింహాసనంపై ఏడుగడియలు కూర్చున్న ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న; దొరలను, విదేశీపాలకులను ఎదిరించి ప్రాణాలు కొల్పోయిన పండుగ సాయన్న, మీరేసాబు, రాంజీగోండు, తుర్రేబాజ్‌ఖాన్‌లు; నిజాం నిరంకుశ పాలన నెదిరించి ప్రాణాలు కోల్పోయిన బందగీ, దొడ్డి కొమురయ్య; తన పేరు చెప్పితే భూస్వాములు నిద్రలోనే జడుసుకునేలా పోరాటం చేసి గెలిచిన చాకలి ఐలమ్మ; ప్రజల బాధలను పట్టించుకోని ప్రభువులెందుకని పాటలు కట్టి ప్రజాచైతన్యాన్ని పురికొల్పిన బండి యాదగిరి; అడవిలోని ప్రతి అంగుళంపై గోండు బిడ్డలకే అధికారముందని గర్జించిన కొమురం భీము; ప్రాణంకన్నా భావప్రకటనా స్వేచ్ఛయే మిన్న అని భావించిన షోయబుల్లాఖాన్; తెలుగు వాళ్ళ సాంఘిక చరిత్రను బళ్ళకెత్తిన సురవరం ప్రతాపరెడ్డి; నికృష్ట నిజాం పాలనను అంతం చేయడం కోసం కవిత్వం రాస్తూ కదన రంగంలోకి దూకిన కొదమసింహం దాశరథి; అన్యాయాన్నెదిరించినోడే నాకు ఆరాధ్యుడని ప్రకటించిన

ప్రజాకవి కాళోజి; ఒక్కరోజే బైరాన్‌పల్లిలో రాక్షస పోలీసులు జరిపిన కాల్పుల్లో 88 మంది స్త్రీలు, పురుషులు, వృద్ధులు, పిల్లలు మరణించగా కాలం మూగగా రోదించిన దుర్ఘడియ; జలియన్ వాలాబాగ్ దురంతాన్ని తలపింపజేసిన పర్కాల సంఘటన; భూమి, భుక్తి, విముక్తి కోసం అసువులు బాసిన అమరులున్న తెలంగాణా- ఇలా ఎన్నో ఎన్నెన్నో సంఘటనలు తెలంగాణా ప్రాంతమంతా విస్తరించి ఉన్నాయి. ఒక్కరోజా రెండురోజులా-శతాబ్దాల తరబడి ప్రతిరోజు ఏదో ఒక చారిత్రక సంఘటన మునివేళ్ళతో భూమిని కెలికినా తెలంగాణా ప్రాంతంలో దొరుకుతుంది. ఇలాంటి వారసత్వం పుట్టుకొచ్చిన పోరాటయోధులు, ఆలోచనాపరులు, కవులు, రచయితలు, కళాకారులు, మేధావులు ఎందరో తెలంగాణా అంతటా కనిపిస్తారు. **ఇలాంటి వారసత్వ నేపథ్యమున్న తెలంగాణా బిడ్డ వెలపాటి రామరెడ్డి గారు.** త్రికాలాల్లో తెలంగాణా ఎట్లా ఉందో **సినిమారీళ్ళలా** మనకళ్ళముందు కదలాడుతున్న దృశ్యంలాగా చూపించారు రెడ్డి గారు.

రామరెడ్డి గారు **ఎనబై ఏళ్ళ నవయువకులు**. తెలంగాణా పేరు వింటనే ఒడలు పులకరించేంత సమాచారం ఇవ్వగల సమర్థులు. నియంత నిజాం కాలంలో దొరల, రజాకార్ల, పోలీసుల, గుండాల అకృత్యాలను, దోపిడీని, దౌర్జన్యాలను కళ్ళారా చూసిన వ్యక్తి. వీటన్నిటి చేత బాధింపబడ్డ గ్రామం **రేగుల** వారిది. బాల్యం నుండి తెలంగాణా పరిస్థితులను చూసాడు కనకనే నిజాం కాలంనాటి తెలంగాణను; విశాలాంధ్ర పేరుతో వచ్చిన ఉద్యమంలోని సీమాంధ్రుల స్వార్థపూరిత ఎజెండాను, ప్రస్తుతం తెలంగాణ నాయకులు రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు అడ్డంకిని ఎలా సృష్టిస్తున్నారనే విషయాలను, నేటి తరానికి సోదాహరణంగా వివరించి చెప్పారు రెడ్డి గారు. తన స్మృతిపథం నుండి తెలంగాణాకు సంబంధించిన ఏ ఒక్క సంఘటన జారిపోకూడదని, వాటిని ఏదో ఒక రూపంలో భవిష్యత్ తరాలకు అందించాలనే మహదాశయం వారి నరనరాన ఉంది. బాలుడిగా, విద్యార్థిగా, ఉద్యోగిగా, బాధ్యత ఎరిగిన పౌరుడిగా, చరిత్ర విస్మరించని ఆలోచనా పరుడిగా రెడ్డి గారి భావనలన్నీ అపురూపమైనవే, వెలలేనివేనని ఈ గ్రంథంలోని ఏ విభాగాన్ని చూసినా అర్థమవుతుంది.

మలివిడత తెలంగాణా ఉద్యమ కాలంలో ఈ ప్రాంతమంతా అగ్నిగోళంగా మారింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించినా, ఉద్యమానికి వెరచి తమ బేలతనాన్ని అప్రయత్నంగానే బయటపెట్టుకుంటున్నాయి. నెహ్రూ కాలం నుండి నేటి వరకు తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని**'వర్తమాన తెలంగాణా'**లో

చూపారు. "ఇక్కడకు కడుపు చేత పట్టుకొని వచ్చిన వారితో పేచీలేదు : కడుపు కొట్టవచ్చిన వారితోనే పేచీ అంత" అని తెలంగాణ ప్రజల వాణికి అక్షర రూపమిచ్చారు రెడ్డిగారు. శ్రీ కృష్ణ కమిటికి ఈ రచయిత ఇచ్చిన నివేదిక "A Case for the State of Telangana" లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక ఉద్యోగుల పేస్కేళ్ళల్లో తెలంగాణా వాళ్ళకు జరిగిన అన్యాయాన్ని సోదాహరణంగా వివరించారు. శ్రీ కృష్ణ కమిటిని చాలా మంది తెలంగాణావాదులు వ్యతిరేకించారు. కాని రెడ్డి గారు కమిటి ఏర్పాటు యొక్క ఔచిత్యాన్ని ప్రశ్నిస్తూనే తన నివేదికను దానికి అందజేసారు. సీమాంధ్రులు 'కీ' ఇస్తే తిరిగే అట్టముక్క ఈ కమిటీ అని తరువాత అందరూ గ్రహించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం ఎగసిన మలివిడత ఉద్యమంలో 600 మందికి పైబడి ప్రాణత్యాగం చేస్తే, శ్రీ కృష్ణకమిటీలో దీన్ని ప్రస్తావించక పోవడమే ప్రబలమైన సాక్ష్యంగా చెప్పారు. సీమాంధ్ర పెట్టుబడిదారులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఏం చెప్పారో దాన్నే శ్రీ కృష్ణ కమిటి తన రిపోర్టులో తెలియజేసింది. ఇక రెడ్డి గారు లాంటి వాళ్ళు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసికుంటుందా?

రెడ్డి గారు చరిత్ర గురించి చెప్పినా నిన్నమొన్ననే జరిగినంత సజీవంగా మనకందించారు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తమయ్యాక ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక తెలంగాణ ప్రజల బతుకులు "పొంగి పొయ్యిలో పడ్డ" చందంగా తయారయ్యాయని తిరుగులేని ఆధారాలను చూపారు వీరు.

**'ఆలోచనా వీచిక'**ల్లో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సంఘటనల పట్ల ఒక విద్యావంతుడు, బాధ్యతాయుతమైన పౌరుడు ఎలా స్పందించగలడు, ఆలోచించగలడు, సాధికారికంగా ఎలా విశ్లేషించగలడు, పరిష్కారం ఎలా చూపగలడనే విషయం స్పష్టమవుతుంది. జాతీయగీతం కావచ్చు, మైనార్టీల సమస్యకావచ్చు, కమ్యూనిస్టుల డొంక తిరుగుడూ కావచ్చు, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో వివిధ రాజకీయ పార్టీల ద్వంద్వ వైఖరి కావచ్చు. ఇట్టి వివిధ విషయాలపై రెడ్డి గారు తన అభిప్రాయాన్ని స్పష్టంగానే తెలిపారు.

రామరెడ్డి గారు ఆంగ్ల భాషా బోధకులు. విశ్వ సాహిత్యాన్ని అభిరుచితో అధ్యయనం చేసారు. "ఆంగ్ల సాహిత్యం జీవించి ఉన్నంత వరకు, ఆంగ్ల కవితా స్రవంతి ప్రవహిస్తూ ఉన్నంత వరకు" జాన్‌కీట్స్‌కు మరణం లేదు. సౌందర్యాన్ని ప్రేమించిన ఈ కవిని **"జాన్‌కీట్స్ : ఒక పరిచయం"** వ్యాసంలో పాఠకుడి హృదయ పీఠిపై కీట్స్ శాశ్వత ముద్రవేసేలా రాసారు. తెలుగులో నిరుపమానమైన

అధిక్షేపకవిత్వాన్ని సృష్టించినకవి **కీ॥శే॥ పేర్వారం జగన్నాథం**. తెలంగాణ పేరు చెప్పితే వీరావేశంతో ఊగిపోయే పేర్వారంను,**తెలంగాణా సిద్ధాంతకర్త కీ.శే. కొత్తపల్లి జయశంకర్** వ్యక్తిత్వంను మరో రెండు వ్యాసాల్లో తెలిపారు. వీరిద్దరూ విశ్వవిద్యాలయాచార్యులైనా ఒక చట్రంలో ఇమిడిపోయే వారు కాదు. నిత్య చైతన్యంతో ఉండి, సమాజాన్ని చైతన్యవంతం చేసిన వ్యక్తులు వీరు. వారిని స్మరించుకోవడం వలన రామరెడ్డి గారి సహృదయత **'స్మృతిపథం'**లో అర్థమవుతుంది.

ఆంగ్లభాషాబోధకులైన రెడ్డి గారు మాతృభాషను సముచితంగా గౌరవిస్తూనే పట్టుబట్టి ఛందస్సు, వ్యాకరణాలను నేర్చుకొని చక్కని పద్యకవిత్వాన్ని రాస్తారు. అయితే ఈ పద్యాన్ని గేయంతోపాటు తెలంగాణా చరిత్రను తెలియజేయడానికి వాహికగా వాడుకుంటారు. వీరి కవిత్వానికి ఇతివృత్తం తెలంగాణాయే. వీరి జీవితం ఆద్యంతాల్లో తెలంగాణాయే విస్తరించి ఉందని ఈ వ్యాసాలు చదివితే అట్టే అర్థమవుతుంది.

రెడ్డి గారి **"తెలంగాణ నడుస్తున్న చరిత్ర"** చదివాక సమాజం పట్ల వారు ఎంత బాధ్యతతో వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది. నిరంతరం స్పృహతో ఉండి సమాజాన్ని గమనించే రామరెడ్డిగారు దాని గమ్యాన్ని సరిగ్గానే ఊహిస్తున్నారు. ఈ **ఎనిమిది పదుల జీవితంలోనూ సమాజం కోసం తపించే రెడ్డి గారికి ఈ తరం నిస్సందేహంగా ఋణపడి ఉంటుంది.**



రాజగృహం
తేది : 23 సెప్టెంబర్ 2011

**(బన్న అయిలయ్య)**

# చరిత్ర గురించి ఒకమాట

ఇది తెలంగాణ నడుస్తున్న చరిత్ర. సమగ్రంగా కాదు, ఒక చిన్న శకలం మాత్రమే. ఇంతకు పూర్వం తెలంగాణ చరిత్రను విస్మరించినారు, ఇప్పుడు వక్రీకరిస్తున్నారు. దానికి కారణం తెలంగాణీయులుగాని, నిష్పక్షపాతదృష్టితో ఉన్నవారుగాని తెలంగాణ చరిత్రను వ్రాయకపోవడం. ఆలోటును పూర్తి చేయడానికి నేటి తెలంగాణీయులు ప్రయత్నాలు ప్రారంభించినారు. అలాంటి ప్రయత్నంలో నాది కూడ ఒక భాగం.

తెలంగాణాది ఎప్పుడూ పోరాట చరిత్రయే. రక్తచరిత్రయే. 1948లో జరిగిన సాయుధ రైతాంగ విప్లవంలో దాదాపు 4000మంది సమరయోధులు తమ రుధిరంతో నేలతల్లికి విజయ తిలకం దిద్దినారు. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని కూలద్రోసి ప్రజారాజ్యాన్ని స్థాపించుకొన్నారు.

విడ్డూరం ఏమంటే, నిరంకుశ ప్రభుత్వంతో పోరాడి విజయం సాధించిన ప్రజలు తరువాత ప్రజాప్రభుత్వాల పేర వచ్చిన ప్రభుత్వాల పాలనల్లో దగా పడ్డారు. ఆ దగా ఇంకా కొనసాగుతూ ఉంది.

1952లో విద్యార్థులు నిర్వహించిన నాన్‌ముల్కీ గోబ్యాక్ ఉద్యమంలో 18 మంది యువకుల నులివెచ్చని రక్తం చిందిందే కాని విజయం లభించలేదు.

1959లో ప్రభుత్వ ఉపాధ్యాయులు జరిపిన ఉద్యమంలో– అంతకు ముందు ఎన్నడూ వినని సమ్మె ఆయుధం ప్రయోగించి కూడ–తమ నుండి లాగివేసుకున్న కొన్ని హక్కుల గురించి హామీలు పొందగలిగినారే గాని హక్కులన్నింటిని పొందలేకపోయినారు.

1969లో జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 369 మంది యువకిశోరాలు నేలరాల్చబడ్డారు. ఎందరో గాయపడ్డారు. కొందరు పదవీచ్యుతులు అయినారు కాని రాష్ట్రాన్ని సాధించలేకపోయినారు.

ఆ ఉద్యమాల స్ఫూర్తి సరస్వతీ నది వలె ప్రజల మనస్సుల్లో అంతర్‌వాహినిగా ప్రవహిస్తు 2001లో బహిర్గతమైంది. అప్పటినుండి జరిగిన ఉద్యమ ఘట్టాలలో ముఖ్యమైన కొన్నిటికి అక్షరరూపం ఇవ్వబూనిన చిన్న ప్రయత్నం ఇది.

ఈ రచనలో నేను శ్రీకృష్ణ కమిటికి సమర్పించిన నివేదికను పొందుపరచినాను. అందులో– ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణకు జరిగిన

ఎన్నో అన్యాయాలలో ఒకటైన- ఉపాధ్యాయుల వేతన స్కేళ్ళలో జరిగిన వివక్షను జీ.వో. నెంబర్ల సహితంగా పేర్కొన్నాను. ఆ రోజులలో (అంటే 1959లో), తెలంగాణలో గల ఐకైక ఉపాధ్యాయ సంఘమైన State Teachers' Union, వరంగల్ జిల్లాశాఖలో బాధ్యతాయుత పదవిని నిర్వహించే అవకాశం నాకు లభించియుండెను. నివేదికలో పేర్కొన్నట్లు, తెలంగాణ ఉపాధ్యాయుల వేతన స్కేళ్ళను దాదాపు సగానికి సగం తగ్గించడమే కాక, ఏదో ఒక కారణం చూపెడుతు తెలంగాణీయులను ఉద్యోగం నుండి తీసివేయడం, ముల్కీ నిబంధనలను త్రోసి రాజని, తెలంగాణేతరులను, తెలంగాణలోని ఉద్యోగాలలో నియమించడం జరిగింది. దానిని దీటుగా ఎదుర్కొని తెలంగాణ ఉద్యోగులమందరం ఒకరోజు D-Day (Demands/Dooms Day) ను, ఒకరోజు Q-Day (Quit Work Day అంటే Strike)ను నిర్వహించినాము. బహుశః, చరిత్రలో ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ పక్షపాత విధానానికి చేసిన మొట్టమొదటి సమ్మె యిదే అయి ఉంటుంది. తెలంగాణకు జరిగిన ఎన్నో అన్యాయాలలో యీ ఒక్కదానిని స్థాలీపులాక న్యాయంగా పేర్కొన్నాను.

తర్వాత శ్రీ కృష్ణ కమిటీ ఏర్పాటులోని అనౌచిత్యం; వివిధ పార్టీ నేతల ఏకాభిప్రాయాను సారం చేసిన 2009 డిసెంబర్ 9నాటి ప్రకటనను కాదని, అట్లే 8 పార్టీల నాయకుల సమావేశంలో అత్యధికుల అభిప్రాయాన్ని కూడ కాదని కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు; తెలంగాణ ఏ విధంగా చిన్న రాష్ట్రం కాదో ఋజువు చేసే అంకెల వివరాలు; ముల్కీ నిబంధనల నేపథ్యం; తెలంగాణే తరుల అధి నాయకత్వంలో గల వివిధ రాజకీయపార్టీల నిర్ణయాల వల్ల తెలంగాణకు జరిగే అన్యాయం, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమ కాలంలో కాలధర్మం చెందిన కొత్తపల్లి జయశంకర్ కృషి తెలంగాణ యెడ అంకితభావంతో వ్యవహరించిన పేర్వారం జగన్నాథం జీవిత విశేషాలు... మున్నగునవి రేఖా మాత్రంగా పేర్కొనడం జరిగింది.

తెలంగాణ చరిత్రను రికార్డు చేయడంలో ఇది మొదటి ప్రయత్నం మాత్రమే.

ఈ రచనకు **'తెలంగాణ డిక్షనరీ'** అని యోగ్యతా పత్రాన్ని యిచ్చిన **శ్రీ చుక్కా రామయ్య** గారికి

**'తెలంగాణయే ఎజెండా'** అని నా స్వేచ్ఛోద్యమ నిబద్ధతకు కొలబద్దను నిబద్ధించిన **ఆచార్య బన్నా అయిలయ్య** గారికి ధన్యవాదములు.

రచనారంగంలో నన్ను ప్రోత్సహిస్తు వస్తున్న వివిధ సాహితీసంస్థలకు, నా సాహితీ మిత్రులకు కృతజ్ఞతలు.

నా ధర్మపత్ని యశోదకు, నా పిల్లలకు, వారి జీవిత భాగస్వాములకు, వారి పిల్లలకు, వారి జీవిత భాగస్వాములకు ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించాలని దేవదేవుడైన సాయీశుని ప్రార్థిస్తున్నాను.

ఈ పుస్తకమును ఇంత చక్కగా ముద్రించిన సాహితి ప్రింటర్స్, హనుమకొండ వారికి కృతజ్ఞతలు.

నేనెప్పుడూ ప్రకటిస్తున్నట్లు యిది యెవరికి వ్యతిరేకంగా వ్రాసి రచనకాదు. పీడితుల పక్షాన ఒక పీడితుని నివేదన. పీడితు లెక్కడున్నను వారి పక్షాన ఎలిగెత్తే గొంతుకయే యిది.

తెలంగాణాతో పాటు తెలంగాణకు గుండెయైన హైద్రాబాద్‌ను సాధించడం కూడా ఈ ఉద్యమ ప్రధానోద్దేశ్యం.

**"జబ్ హమ్ అప్నా హిస్సా మాంగేఁగే**
**పూరా హిస్సా మాంగేఁగే**
**ఏక్ ఖేత్ నహీఁ, ఏక్ దేశ్ నహీఁ**
**సారీ దునియా మాంగేఁగే**
**చాంద్ సితారే మాంగేఁగే"**

**–ఫైజ్ అహమ్మద్ ఫైజ్.**

సంక్రాంతి, 2012
హనుమకొండ

**– వెలపాటి రామరెడ్డి**
గ్రంథకర్త

-: విషయసూచిక :-

## తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ పోరాటం


| | | |
|---|---|---|
| 1. | తెలంగాణ రాష్ట్ర సమితి (తె.రా.స) అవిర్భావం | 1 |
| 2. | తె.రా.స. - కాంగ్రెస్ పొత్తు | 1 |
| 3. | తెలంగాణకు అనుకూలంగా కాంగ్రెస్ బహిరంగ వాగ్దానం | 2 |
| 4. | తెలంగాణపై ప్రజల స్పష్టమైన తీర్పు | 2 |
| 5. | కనీస ఉమ్మడి కార్యక్రమం: రాష్ట్రపతి ప్రసంగం | 2 |
| 6. | కేంద్ర ప్రభుత్వ సుస్థిరతకై తె.రా.స. తోడ్పాటు | 4 |
| 7. | కాంగ్రెస్ దాటవేత ధోరణి | 5 |
| 8. | ప్రణబ్ ముఖర్జీ నియామకం | 5 |
| 9. | ప్రణబ్ కమిటీ చేయవలసిన పని తె.రా.స. చేసింది | 6 |


## తెలంగాణపై విస్తృత ఆంగీకారం


| | | |
|---|---|---|
| 10. | వివిధ పార్టీల లేఖలు | 8 |
| 11. | కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిరాహారదీక్ష | 27 |
| 12. | 2009 డిసెంబర్ 9 నాటి హోంమంత్రి ప్రకటన | 28 |
| 13. | 2009 డిసెంబర్ 23 నాటి హోంమంత్రి ప్రకటన | 30 |
| 14. | శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు | 30 |
| 15. | వివిధ వర్గాల అభిప్రాయాలకై శ్రీకృష్ణ కమిటీ ప్రకటన | 31 |
| 16. | శ్రీకృష్ణ కమిటీకి రచయిత సమర్పించిన నివేదిక | 32 |
| 17. | శ్రీకృష్ణ కమిటీని బహిష్కరించవద్దని రచయిత లేఖ | 40 |
| 18. | శ్రీకృష్ణ కమిటీ సిఫార్సులు | 45 |
| 19. | శ్రీకృష్ణ కమిటీ చేసిన వక్రీకరణలు | 47 |
| 20. | శ్రీకృష్ణ కమిటీ నివేదిక : 8వ అధ్యాయం | 53 |
| 21. | శ్రీకృష్ణ కమిటీ కలిగించిన కల్లోలం | 57 |
| 22. | మిలియన్ మార్చ్ | 58 |
| 23. | సకలజనుల సమ్మె | 60 |
| 24. | సమ్మెకు విరామం | 63 |

| | | |
|---|---|---|
| 25. | పెద్దల నిరాహారదీక్ష (వెంకటరెడ్డి, లక్ష్మణ్‌బాపూజీ) | 65 |
| 26. | శ్రీమతి నళిని, డి.ఎస్.పి. పదవీ త్యాగం | 65 |
| 27. | శ్రీ మేకల మస్తాన్‌రావు ఆదర్శం | 66 |
| 28. | తెలంగాణ చిన్న రాష్ట్రమా? కాదు | 68 |
| 29. | Why Telangana? 2001లో వ్రాసిన వ్యాసం | 69 |
| 30. | ప్రత్యేక తెలంగాణకు ప్రత్యామ్నాయం లేదు | 76 |
| 31. | సీమాంధ్రుల అధినాయకత్వంలో రాజకీయ పార్టీలు | 88 |
| 32. | CPI (M) | 93 |
| 33. | తెలుగుదేశం పార్టీ | 98 |
| 34. | భారతీయ జనతా పార్టీ | 100 |
| 35. | కాంగ్రెస్ పార్టీ | 104 |
| 36. | CPI | 108 |
| 37. | ముల్కీ నిబంధనల నేపథ్యం | 109 |
| స్మృతిపథం | | |
| 38. | జయశంకర్ గారు – నేను | 113 |
| 39. | అధిక్షేపకవి – పేర్వారం | 123 |
| 40. | జాన్‌కీట్స్ – ఒక పరిచయం | 130 |
| 41. | ఆర్ట్స్ కాలేజీలో నా అనుభవాలు – జ్ఞాపకాలు | 138 |
| ఆలోచనా వీచికలు (సంపాదకులకు లేఖలలో కొన్ని) | | |
| 42 | జాతీయగీతం | 145 |
| 43. | గిర్‌గ్లానీ కమిషన్ సూచనలు | 147 |
| 44. | గిల్ సూచన పాటించదగిందే | 156 |
| 46. | అధికారుల బానిస మనస్తత్వం | 157 |
| 47. | మరొక శేషన్ అవసరం | 160 |
| 48. | కశ్మీర్‌కు పరిష్కారం | 162 |
| 49. | ఒకే నేరానికి రెండు శిక్షలా ! | 166 |
| 50. | గాంధీయం : తెలంగాణం | 174 |
| 51. | తెలుగు లిపి సంస్కరణలు | 176 |
| 52. | చట్టం స్పిరిట్ – గవర్నర్ – అంబేద్కర్ | 187 |
| 52. | తెలంగాణ ఉద్యమంలోని కొందరి అమరుల వివరాలు | 188 |

# తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ పోరాటం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం గల తెలంగాణా ప్రాంతాన్ని ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని జరుగుతున్న పోరాట ఘటనలు.

**తెలంగాణ రాష్ట్ర సమితి (తె.రా.స) ఆవిర్భావం (2001 ఏప్రిల్ 27) :**

మలిదశ ఉద్యమకాలంలో రాష్ట్ర సాధన కొరకు మాత్రమే యేర్పడిన ఏకైక పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి. అది కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారథ్యంలో ఏర్పడింది. ఆ పార్టీ ఏర్పడిన రెండు మాసాలలోనే వచ్చిన **స్థానిక సంస్థల ఎన్నికలలో** అది సాధించిన విజయాలు దేశ రాజకీయాలలో మునుపెన్నడు కనివిని యెరుగనట్టివి. అవి రాష్ట్రంలోని పార్టీలలో సంచలనం సృష్టించినవి. ప్రత్యేక రాష్ట్రం కొరకు తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఎంత ప్రగాఢమైనదో, ఎంత స్థిరమైనదో మరొక సారి ఋజువయింది. ఈ గెలుపుకు తెరాస కార్యకర్తల కృషి కంటె తెలంగాణ ప్రజలలో నిబిడి నిద్రాణమై ఉన్న స్వరాష్ట్రకాంక్ష ప్రధాన కారణమని చెప్పవలిసి ఉన్నది. ఈ పరిమాణంతో, తెలంగాణ వాదాన్ని వ్యతిరేకించటమే కాక రాష్ట్ర శాసనసభలో 'తెలంగాణ' పదాన్ని ఉచ్చరించటం కూడ నిషేధించిన **తెలుగుదేశం ప్రభుత్వపు** పునాదులు కదిలినవి. దాదాపు ఒక దశాబ్దం పాటు అధికారం కొరకు ఆర్రులు చాస్తున్న **కాంగ్రెస్ పార్టీ**లో కొత్త ఆశలు చిగురించినవి.

**తెలంగాణ రాష్ట్ర సమితి – కాంగ్రెస్‌ల పొత్తు :**

స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించిన ఘన విజయాలతో తె.రా.స. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ఒక పదునైన ఆయుధంగా తయారయింది. ఆ నేపథ్యంలోనే 2004 సార్వత్రిక ఎన్నికలు వచ్చినవి. ఆ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఓడించడం తన స్వశక్తితో సాధ్యం కాదని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం గుర్తించింది. ప్రత్యేకించి తెలంగాణ ప్రాంతంలో అది పూర్తిగా అసాధ్యమని భావించింది. అదివరకే దేశస్థాయిలో వివిధ పార్టీలతో పొత్తుల కొరకు ప్రయత్నాలు మొదలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తె.రా.స.తో రాయబారాలకు దిగింది. మొదట్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు కొరకు తె.రా.స. సుముఖంగా లేకుండెను. కాని తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉన్న సాధక బాధకాలు తెలిసిన సంస్థలు, విజ్ఞులు, పొత్తు కొరకు కాంగ్రెస్ అధినాయకత్వం నుండి వచ్చిన ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించాలని సలహా ఇవ్వటం జరిగింది. ఎన్నో చర్చోపచర్చల తరువాత కాంగ్రెస్‌తో పొత్తుకై తెరాస అంగీకరించింది.

చివరికి, ఒకవైపు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర వాదనను వ్యతిరేకించే తెలుగుదేశం పార్టీ భారతీయ జనతాపార్టీతో పొత్తు పెట్టుకుని ఒక కూటమిగా, మరొక వైపు ప్రత్యేక తెలంగాణ సాధనయే ఏకైక ఎజండాగా ప్రకటించిన తె.రా.స.తో పొత్తు కుదుర్చుకున్న కాంగ్రెస్ పార్టీ మరొక కూటమిగా ఏర్పడినవి.

**కాంగ్రెస్ బహిరంగ వాగ్దానం :**

తెలంగాణ ప్రాంతంలో తె.రా.స. కాంగ్రెస్ పార్టీలు చాలా వరకు కలిసి ప్రచారం చేసినవి. కాబోయే ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి సహితంగా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సమితి గులాబి కండువ వేసుకుని తె.రా.స. నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీని ఓడించి, కాంగ్రెస్ కూటమిని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఇక అడ్డంకులుండవనే స్పష్టమైన సంకేతాలు యిచ్చినారు. ఆ సందర్భంగా, కరీంనగర్‌లో ఒక ఎన్నికల ప్రచార సభలో 2004 మార్చి 11న ప్రసంగించిన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధి చేసిన వాగ్దానం ఆమె మాటల్లోనే :

"తెలంగాణ మనోభావాల పట్ల నాకు పూర్తి అవగాహన ఉన్నది.

ఇక్కడ ఎంత అభివృద్ధి జరగవలసి ఉండెనో అంత జరగలేదని నాకు తెలుసు.

ఉపాధి రంగంలో లభించవలసిన అవకాశాలు దక్కకుండా పోయినవి.

**మీ భావోద్వేగాలను నేను గౌరవిస్తాను.**

**ఒక వేళ ఈ రాష్ట్రంలో మరియు కేంద్రంలో మా ప్రభుత్వాలు ఏర్పడితే,**

**మీ ఆకాంక్షలను సఫలం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం."**

**తెలంగాణపై ప్రజల స్పష్టమైన తీర్పు :**

ఎన్నికలలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించే తె.దే.పా. కూటమిని చిత్తుగా ఓడించి, ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని బలంగా వినిపిస్తున్న తె.రా.స.తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ కూటమికి రాష్ట్ర ప్రజలు పట్టంగట్టినారు.

**కేంద్ర ప్రభుత్వ కనీస ఉమ్మడి కార్యక్రమం : రాష్ట్రపతి ప్రసంగం**

ఎన్నికల ఫలితాలు రాగానే కాంగ్రెస్ పార్టీ తె.రా.స.ను కేంద్రంలో ఏర్పడబోయే సంకీర్ణ ప్రభుత్వంలో చేరుటకు ఆహ్వానించింది. కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటేనే తాను ప్రభుత్వంలో చేరటం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1510**

* * *

Read other books of Velpati Rama Reddy @

http://kinige.com/kbrowse.php?via=author&name=Velapati+Rama+Reddy&id=547